# రూరల్ ప్రజలకు అండగా ఉంటా..

- నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా..
- బీఆర్ఎస్ ప్రభుత్వంతో అన్నివర్గాల సంక్షేమం
- కాంగ్రెస్, బీజేపీని నమ్మితే మోసపోతాం
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



రావుట్లలో బాజిరెడ్డికి స్వాగతం పలికేందుకు బోనాలతో వస్తున్న మహిళలు



న్యావనందిలో వృద్ధురాలితో కరచాలనం చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్



న్యావనందిలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

సిరికొండ, నవంబర్ 11 : 'నాకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలి, ఎప్పటిలాగే ప్రజలకు అండగా ఉండడంతోపాటు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా' నని బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఎన్నికల్లో భాగంగా మండలంలోని సర్పల్లి తండా, పెద్దవాల్గోట్, పోత్నూర్, చిన్నవాల్గోట్, నర్సింగ్‌పల్లి, న్యావనంది, నారాయణపల్లి, రావుట్ల, కుర్దుల్‌పేట్, మైలారం గ్రామాల్లో ఆయన శనివారం ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో బాజిరెడ్డికి మహిళలు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూనే, తన హయాంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బాజిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులతోపాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలుచేస్తున్నదన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, పరిశుభ్రంగా మారాయని అన్నారు. ప్రతి ఇంటికీ ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరుతున్నదని తెలిపారు. ఎన్నికల సమయంలో వచ్చి అబద్ధపు ప్రచారాలు చేసే కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను వివరించారు. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 3 వేలు, గ్యాస్ సిలిండర్‌ను రూ. 400కు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగీతా రాజేందర్, జడ్పీటీసీ మాన్‌సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, అన్ని అనుబంధాల సంఘాల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం బాజిరెడ్డికే మళ్లీ పట్టం కట్టాలి



గుండారంలో బీసీ కులస్తుల పెద్దలతో సమావేశమైన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 11 : నియోజక అభివృద్ధి, ప్రజల సంక్షేమ కోసం కృషిచేస్తున్న నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషిచేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పిలుపునిచ్చారు. మండలంలోని గుండారం, మల్కాపూర్(ఏ) గ్రామాల్లో బీసీ కులస్తుల పెద్దలతో శనివారం సమావేశం నిర్వహించగా.. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజాసంక్షేమాభివృద్ధి కోసం బీఆర్ఎస్ కృషిచేస్తున్నదన్నారు. బీసీ కులస్తులు బాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేయాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలను ప్రజలకు వివరించి, చైతన్యపర్చాలన్నారు. బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. సమావేశాల్లో జడ్పీటీసీ బొల్లెంక సుమలతా గోపాల్‌రెడ్డి, నుడా డైరెక్టర్ ముస్కె సంతోష్, సర్పంచులు లక్ష్మణ్‌రావు, శేఖర్‌గౌడ్, ఎంపీటీసీలు అంకల గంగాధర్, శాంత సాయన్న, సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దర్శనం దేవేందర్, హన్మంతు, మధుసూదన్, భోజారెడ్డి, శంకర్, పర్యాగౌడ్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీహరినాయక్, నాయకులు దాసరి ఒడ్డెన్న, జమీర్‌ఖాన్, పోతన్న, హన్మంతు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాజిరెడ్డికి పలు సంఘాల మద్దతు



బాజిరెడ్డికి మదద్దతు తెలుపుతున్న ఆటోడ్రైవర్ల యూనియన్ సభ్యులు

జక్రాన్‌పల్లి/ డిచ్‌పల్లి, నవంబర్ 11 : జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్‌కు చెందిన మైనార్టీలు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ శనివారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాన కాపీని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చిన్నభోజన్నకు అందజేశారు. బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. కలిగోట్ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ల యూనియన్ సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎంఆర్‌పీఎస్) పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీకి మాదిగ, మాదిగ ఉపకులాల సంపూర్ణ మద్దతు ఉంటుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంచందర్ మాదిగ, మాదిగ ఉపకులాల మహిళా జిల్లా అధ్యక్షురాలు పులింటి తార ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు.

# సుపరిపాలన కొనసాగాలంటే బీఆర్ఎస్సే మళ్లీ రావాలి

- ధర్పల్లిని రూ. 205 కోట్లతో అభివృద్ధి చేశా..
- బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

ధర్పల్లి, నవంబర్ 11 : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతున్నదని, పాలన ఇలాగే కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్సే రావాలని బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ధర్పల్లిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి ముద్రించిన కరపత్రాలను ఆయన ధర్పల్లిలో శనివారం ఆవిష్కరించారు. తాను రూరల్ ఎమ్మెల్యేగా ధర్పల్లిలో రూ. 205 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దానని అన్నారు. తనను మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్దబాల్‌రాజ్, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, మాజీ చైర్మన్ జీయర్ కిశోర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మాజిద్, నాయకులు సురేందర్‌గౌడ్, చెలిమెల రంజిత్, నజీర్, పోతరాజు, లింగం, సురేశ్, ఇర్ఫాన్, రాజేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



ధర్పల్లిలో అభివృద్ధి నివేదికల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

# బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం



ఇందల్వాయి మండలం నల్లవెల్లిలో ప్రచారం చేస్తున్న ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, బీఆర్ఎస్ నాయకులు



రూరల్ మండలం గుండారంలో బాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

డిచ్‌పల్లి/ ఇందల్వాయి/ నిజామాబాద్ రూరల్, నవంబర్ 11 : బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శనివారం ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల గురించి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లిలో ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కారుగుర్తుకే ఓటు వేసి రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, సర్పంచ్ నోముల విజయలక్ష్మారెడ్డి, నాయకులు సాయిలు, లక్ష్మణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో సర్పంచ్ గడ్డం రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆసది రవీందర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాలేకర్ ప్రవీణ్, యూత్ విభాగం మండల ప్రధానకార్యదర్శి లొక్కిడి యాదగిరి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గీత, ఉపాధ్యక్షురాలు ఆల్వాల బుచ్చమ్మ, నాయకులు పాల్గొన్నారు. రూరల్ మండలంలోని గుండారంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటా అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లెంక సుమలతా గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుకర్‌రావు, సర్పంచ్ లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ అంకల గంగాధర్, సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, మాజీ సర్పంచ్ ఒడ్డెన్న, బీఆర్ఎస్ నాయకులు జమీర్‌ఖాన్, అబ్దుల్ ఖదీర్, పోతన్న, ఉమాపతి పాల్గొన్నారు.